# అవినీతికి తావులేకుండా సుపరిపాలన కోసం పని చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)** అవినీతికి తావు లేకుండా సుపరిపాలన కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారులలో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ట్రైనీ అధికారులు శిక్షణ అనంతరం ఉద్యోగ బాధ్యతలలో అవినీతికి తావులేకుండా సుపరిపాలన అందించాలని,పారదర్శకంగా,జవాబుదారిగా ఉద్యోగం చేసినపుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. దేశంలో గ్రామీణ వ్యవస్థ చాలా పెద్దదని ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల అభివృద్దే దేశ అభివృద్ధి అన్నారు. సేవల్లో తమ చుట్టూ ఉన్న వనరులను ఉపయోగించుకోవాలన్నారు.ఉద్యోగ సేవల్లో టెక్నాలజీని కూడా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కే సి ఆర్ జన్మదిన వేడుకలు



**- వాస్తవ తెలంగాణ /.**ఓల్డ్ బోయిన్పల్లి 262 ఉ అస్మత్ పెట్ 264 డివిజన్స్ లో 17- ఫీవఎ - 2026...జనం గుండెల్లో నిలిచిన జననేత తెలంగాణ సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలుమాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ శ్రీ ముద్దం నరసింహ యాదవ్ గారి నివాసంలో వారి ఆధ్వర్యంలో.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారు హాజరైనారు..పేద మహిళలకు 1200 వందలకు పైగా చీరల పంపిణీ -- కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించి కె సి ఆర్ కి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్,కర్రె జంగయ్య, సెక్రటరీ మేకల హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత,గడ్డం నర్సింగ్ రావు ,బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, పిట్ల రాజు, ఉదయరాణి, అనురాధ, శశికళ, స్వరూప గౌడ్ ,దుర్గ ,సంతోషి, ఈశ్వరమ్మ , కమల, దేవి, ఉమక్క, అర్చన , ఉమా ,సంతోషి, సునంద , కుమ్మరి బాలరాజ్, కోమటి బాలరాజ్, నగేష్, పోచయ్య, పిట్ల రాజు, షర్ఫు, సాదిక్, ఇమ్రాన్, జీకే,మక్కలసత్యనారాయణ, రాజు గౌడ్, దేవేందర్, లూయిస్, శ్యామ్ , మోహన్, మహేష్ , ప్రవీణ్, ప్రశాంత్, అరుణ్, ప్రదీప్, సత్యనారాయణ, చందర్, మధు, నరేష్ ,సీనియర్ మహిళలు కార్యకర్తలు అభిమానులు కుల సంఘాల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు జై కేసీఆర్, జై ఎన్టీఆర్, జై ముద్దమన్న,

# ఏల్ ఓ సి ని అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తావ తెలంగాణా డైలీ న్యూస్ /.**మల్కాజ్ గిరి నియోజకవర్గం నేరేడ్ మెట్ ఆర్ కే పురం ప్రాంతానికి చెందిన చిన్నారి పైత్రం అవంతిక కు అత్యవసర వైద్య సహాయం అవసరం కావడంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను సంప్రదించడంతో ఎమ్మెల్యే నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందించడం జరిగింది.వైద్యుల సూచనల మేరకు ఆ చిన్నారికి అవసరమైన చికిత్స ఖర్చుల నిమిత్తం ఏల్ ఓ సి కోసం ప్రభుత్వానికి ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన ఏల్ ఓ సి ని మంగళవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో చిన్నారి తండ్రికి అందజేసి వారి కుమార్తె త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనసారా ఆకాంక్షించారు.ఏల్ ఓ సి ని అందజేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దు సత్యనారాయణ ఉన్నారు

# గుమ్మడిదలలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **అపర భగీరథుడిగా కేసీఆర్**
- **పదేళ్ల పాలనలో సంక్షేమం**
- **రాష్ట్ర నాయకుడు గోవర్ధన్ రెడ్డి**
- **గుమ్మడిదలలో ఘనంగా జన్మదిన వేడుకలు**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అపర భగీరథుడిగా నిలిచారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పదేళ్ల పాలనలో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రైతులకు స్థిరత్వం కల్పించారని, అనేక సంక్షేమ పథకాలతో ప్రతి వర్గానికీ అండగా నిలిచారని వెల్లడించారు. తెలంగాణకు సాగునీటి సౌభాగ్యాన్ని తీసుకువచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా కేసీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.గుమ్మడిదల మున్సిపాలిటీలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజశేఖర్, మురళి చక్రపాణి, హుస్సేన్, తుపాకుల రాజు,సత్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేష్, నాయకులు నరసింహారెడ్డి, సద్దివిజయ భాస్కర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మంగయ్య, మంద భాస్కర్ రెడ్డి, శివ, ఎండి గౌస్, మొగులయ్య, పద్మా రెడ్డి,ఆంజనేయులు, కిరణ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత గౌరవ కేసీఆర్ గారి 72వ జన్మదిన వేడుకలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మాజీ డిప్యూటీ స్పీకర్,జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం పద్మ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంపార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం కోసం అనేక కష్టాలు నోచుకుని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల కల నెరవేరించింది కెసిఆర్ అని అన్నారు.10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను 29వ రాష్ట్రం నుండి నెంబర్ వన్ స్థాయికి తెచ్చిన ఘనత కేసిఆర్ దే అని పేర్కొన్నారు. మెదక్ జిల్లా తరపున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరపున కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కెసిఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. రాబోయే కాలంలో తెలంగాణలో తప్పకు ండా మళ్లీ ముఖ్యమంత్రిగా కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుం టున్నారన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,సెక్రటరీ. కృష్ణ గౌడ్ , బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ లు లలిత,స్వరూప,గంగామణి,ఉదయ్ కుమార్,జుబేర్ అహ్మద్, దీపక్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొట్టాల. విశ్వం,ఆర్కే శ్రీనివాస్,మాయ.మల్లేశం, చంద్రకళ,విజయలక్ష్మి,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి ,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజా గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు లింగ రెడ్డి,సురేందర్ గౌడ్,సంతోష్, మోచి. కిషన్,సాదిక్, కిషన్, ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ, ఇందాద్, సాయిలు, సాప.సాయిలు, ఇలియాజ్ ,నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్, ఎంబిపూర్ మహేష్,రవి,మాజీ సర్పంచ్ లతోపాటు, మెదక్ పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు






**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూప్రజలు మళ్లీ కారే కావాలి అని కోరుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశాయని పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మనసులను గెలుచుకుందని పేర్కొన్నారు.పోలీస్ అండ, డబ్బుల ప్రభావంతోనే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని ఆరోపించారు. డబ్బుల ప్రభావం పోలీసుల అత్యుత్సాహం మధ్య వచ్చిన ప్రజా తీర్పును బిఆర్ఎస్ పార్టీ శిరసావహిస్తుందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే సహకారంతో పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి వార్డుకు రూ. 8 కోట్లు మంజూరు చేసే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచిస్తున్నారు కెసిఆర్ తిరిగి రాక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హక్కీమ్ డాశ్రీహరి పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి మధుసూదన్ రెడ్డి విఠల్, మల్ల గౌడ్రామప్ప, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజాద్, యువత అధ్యక్షులు వాజిత్, శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, జలందర్, లాడే మనిలా మల్లేశం, నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పొన్న రాజేందర్ రెడ్డి పొన్న దశరథ్ రెడ్డి శ్రీకాంత్, సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు..

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**

రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బి ఆర్ టి యు ఆధ్వర్యంలో మేడ్చల్ చెక్ పోస్ట్ లోని ఇండస్ట్రియల్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారని తెలిపారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిజం నిప్పులాంటిది, అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూస్తే దాగదు. కేసీఆర్ సాధించిన ప్రగతి కేంద్రం ప్రకటించిన ఆర్థిక సర్వే నివేదికలతోనే స్పష్టమైంది. ఇప్పటికే కాగ్ రిపోర్ట్, నీతి ఆయోగ్‌తో పాటు అంతర్జాతీయ సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని గుర్తించాయి. కేసీఆర్ పాలనపై దుష్ప్రచారం చేసే రాజకీయ నేతలు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి” అని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాణి ఇంజన్ వాల్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ నరసింహ చారి, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్ , పెయింటర్స్ అసోసియేషన్ మేడ్చల్ బి ఆర్ టి యు అధ్యక్షులు సుధాకర్, డబ్ల్యూర్ బి ఆర్ టి యు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, గోపాల్, వెంకటేశ్వరరావు, సుదర్శన్, భీమునాయుడు,నరేష్, స్మరన్ కుమార్,జయ జ్యోతి లంక, ఎర్రయ్య ,కార్మికులు పాల్గొన్నారు.



# కారుణ జన్ముడు కేసీఆర్

**- పటాన్చెరులో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్..**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు పటాన్చెరులో ఘనంగా నిర్వహించాయి. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కలను సాకారం చేసిన గొప్ప మహనీయుడు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు

# విద్యార్థులలో కనీస విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలిఎన్.శంకర్ మండల విద్యాధికారి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మంగళవారం రోజున గల ప్రభుత్వ నూతన ప్రాథమిక కోహీర్ బేస్ పాఠశాల మరియు రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.
ప్రాథమిక పాఠశాల కోహీర్ బేస్ లో తరగతి వారీగా తెలుగు మరియు ఇంగ్లీష్ విషయాలను చదివించి వ్రాయించడం జరిగిందని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లేదా పెంపొందించడం ఒక ముఖ్యమైన అంశం అని, విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించి,ప్రతి విద్యార్థిలో తరగతిలో నైపుణ్యం, సామర్థ్యం పెంపొందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు కూడా కనీసఅభ్యసన నైపుణ్యాలను, లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు రాజు, సరిత, టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# కుత్బుల్లాపూర్ జోన్ కార్యాలయంలో ఏసీబీ మెరుపుదాడి

**- మ్యూటేషన్‌కు లంచం డిమాండ్ ఆరోపణలు -- చింతల్ సర్కిల్ సీనియర్ టాక్స్ ఇన్‌స్పెక్టర్‌పై ఉక్కుపాదం**






**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....**

పట్టణ పరిపాలనలో అవినీతికి తావులేదని స్పష్టం చేస్తూ ుఎశ్రీఱఅస్త్రుఱఱ-జశీతీతీబజ్ఱశీఅ దీబతీఝబ (ఏసీబీ) కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంపై మంగళవారం ఉదయం మెరుపుదాడులు నిర్వహించింది. చింతల్ సర్కిల్‌లో సీనియర్ టాక్స్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వహీద్‌పై లంచం డిమాండ్ ఆరోపణలు రావడంతో ప్రత్యేక బృందం కార్యాలయాన్ని చుట్టుముట్టి విస్తృత తనిఖీలు చేపట్టింది.ఫిర్యాదు ఎలా వెలుగులోకి వచ్చింది?
భగత్ సింగ్ నగర్‌కు చెందిన ఓ గృహ యజమాని నాలుగేళ్ల క్రితం కొనుగోలు చేసిన ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను అసెస్‌మెంట్, మ్యూటేషన్ (పేరు మార్పు) ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తన పేరున నమోదు చేయాలంటే రూ.2.75 లక్షలు చెల్లించాలంటూ నోటీసులు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.తదుపరి దశలో రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు, చివరకు రూ.90 వేలుకు ఒప్పందం కుదిరినట్లు సమాచారం. మొదటగా రూ.10 వేలును చెల్లించిన బాధితుడిపై మిగతా మొత్తానికి ఒత్తిడి పెరిగిందని తెలిసింది. చివరికి రూ.75 వేలివ్వడానికి సిద్ధమని చెప్పిన సమయంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.
ప్రణాళికాబద్ధ చర్యలురంగారెడ్డి జిల్లా రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ పర్యవేక్షణలో బృందం కార్యాచరణ చేపట్టింది. ఫిర్యాదు ఆధారంగా ఉచ్చుపన్నిన అధికారులు, కార్యాలయంలోని పన్ను వసూళ్ల రికార్డులు, అసెస్‌మెంట్ ఫైళ్లు, మ్యూటేషన్ పత్రాలను స్వాధీనం చేసుకుని లోతుగా పరిశీలిస్తున్నారు. సంబంధిత సిబ్బందిని విడిగా విచారిస్తూ కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు.
బదిలీ అనంతరం వివాదంవహీద్ ఇటీవల గాజులరామారం సర్కిల్ నుంచి చింతల్ సర్కిల్‌కు బదిలీ అయినట్లు తెలిసింది. బదిలీ అయిన కొద్ది కాలానికే లంచం ఆరోపణలు వెల్లువెత్తడం అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది.ప్రజల్లో ఆందోళనమున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, మ్యూటేషన్ వంటి సేవలు సాధారణ పౌరుల రోజువారీ అవసరాలు. ఈ సేవలకుగాను లంచాల డిమాండ్ వస్తే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. తాజా ఘటన ప్రజల్లో అవినీతి పట్ల ఆగ్రహాన్ని మరింత పెంచింది.తదుపరి చర్యలుదాడులు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. సేకరించిన ఆధారాలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టే అవకాశముంది.కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ పరిణామం మున్సిపల్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారశైలిపై మళ్లీ దృష్టి సారించేలా చేసింది. అవినీతి ఆరోపణలపై ఏసీబీ కఠిన వైఖరి కొనసాగుతుందనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.

# నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం.

**- విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మరియు కౌన్సిలర్లు పద్మా వెంకట్రాంరెడ్డి, మాధవి సత్యనారాయణ, ప్రమీల సంజీవరెడ్డి, హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డిలను గుమ్మడిదల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కాసోజి రవీంద్ర చారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.నూతన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గుమ్మడిదల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వి లక్ష్మణ్ చారి, కే అశోక్ చారి, సిహెచ్ రమేష్ చారి, కే దామోదర్ చారి, కే సత్యనారాయణ చారి, కే భద్రయ్య చారి, కే భాస్కర్ చారి,సంఘ సభ్యులు, నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపి




# ఇస్నాపూర్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్ కైవసం




**ఇస్నాపూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:**

ఇస్నాపూర్ తొలి చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకుంది. 20 వార్డుల కౌన్సిలర్ సుమలత చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. లగ్డారంలోని కార్యాలయంలో జరిగిన చైర్ పర్సన్ ఎన్నికల్లో కౌన్సిలర్లు ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఇస్నాపూర్ వైస్ చైర్మన్ గా మాధవిలగ్డారంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీ మొదటి చైర్ పర్సన్ గా 8వ వార్డుకు చెందిన టిఆర్ఎస్ కౌన్సిలర్ మాధవి . ఈ ఎన్నికతో టిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతన చైర్ పర్సన్ మాధవి తెలిపారు. ఈ ఎన్నిక మున్సిపాలిటీ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టం.

## వాహనదారుల సౌలభ్యం కోసం నూతన సంస్కరణలు - దళారి వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు




వాహనదారులకు సౌలభ్యం కోసం రవాణాశాఖ అనేక నూతన సంస్కరణలు తీసుకువస్తుంది. ఆన్?లైన్ సేవల నుంచి షోరూంలో రిజిస్ట్రేషన్ సేవల వరకు దళారి వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. రోడ్డు ప్రమాద బాధితులను రక్షించిన వారిని రహవీర్ పథకం కింద ప్రోత్సహిస్తుంది. రహదారుల్లో ప్రమాదాల బారినపడిన వారికి తక్షణ చికిత్స అందించేందుకు క్యాష్?లెస్ ట్రీట్ మెంట్?ను అందుబాటులోకి తీసుకురాబోతుంది. వచ్చే నెల మూడో వారంలో వాహన్ వెబ్ సైట్?ను తెలంగాణలో ప్రారంభించబోతుంది. రవాణాశాఖ తీసుకువచ్చిన, తీసుకురాబోతున్న నూతన సంస్కరణలపై రవాణాశాఖ విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ (జేటీసీ) చంద్రశేఖర్?తో ముఖాముఖీ.

రక్షించడమే ధ్యేయం : రోడ్డుపై ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని చూసిన మరుక్షణం స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన పౌరులను 'రహవీరులు'గా పరిగణిస్తామని రవాణాశాఖ విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలని నిర్ణయించారని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాలకు గురైనవారిని రక్షించడమే అని ఆయన వెల్లడించారు. రోడ్డు ప్రమాదానికి గురయ్యేవారిని సకాలంలో ఆసుపత్రికి తరలించకపోవడం వల్లే వారు మరణిస్తున్నారని పలు సర్వేలలో తేలిందన్నారుఈ పథకం ద్వారా రహవీరులకు రూ.25 వేల పారితోషకం అందజేస్తారని జేటీసీ వెల్లడించారు. ఒక వ్యక్తి ప్రమాదంలోని మరో వ్యక్తిని కాపాడితే అతడికి రూ.25 వేలు అందుతుందన్నారు. అదే నలుగురు కాపాడితే ఆనగదును సమానభాగాలుగా విభజించి వారికి అందజేస్తారని వివరించారు. దీనికోసం రూ.25 లక్షల గ్రాంట్?తో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు. దీనిలో భాగంగా డిస్ట్రిక్ట్? అప్రైజల్ కమిటీ జిల్లా స్థాయిలో జిల్లా కమిటీలను, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర కమిటీను నియమించిందన్నారు.అమలు ఇా : అయితే జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్? అప్రైజల్ కమిటీ దీనిని మానిటరింగ్ చేస్తుందని జేటీసీ అన్నారు. దీనికి కలెక్టర్ ఛైర్మన్?గా ఉంటారని తెలిపారు. జిల్లా ఎస్పీ మెంబర్?గా, జిల్లా ట్రాన్స్?పోర్ట అధికారి కన్వీనర్?గా వ్యవహరిస్తారని వివరించారు. వాహనలతో కూడిన ఏ ప్రమాదానికైనా ఇదే మానిటరింగ్? చేస్తుందన్నారు. బ్రెయిన్ ఇన్?జ్యూరీ, స్పైనల్? సమస్య, 7 రోజుల ఆసుపత్రి ఇలాంటి చాలా పరిస్థితులు దీనికిందకు వస్తాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యులు సర్టిఫై చేశాక ఎస్?హెచ్?ఓకు అందజేస్తారని ఆపై జిల్లా కమిటీకి చేరవేస్తారని పేర్కొన్నారు. చివరిగా వాటిని జిల్లా కమిటీ ఆమోదించాల్సి ఉంటుందన్నారు. తర్వాత దీనిని ట్రాన్స్?పోర్ట్? కమీషనర్?కు ఫార్వర్డ్ చేస్తారు. వీరు ధృవీకరించాక నగదును రహవీరుల బ్యాంకు ఖాతానికి పంపిణీ చేస్తారని వివరణ ఇచ్చారు.వారి వివరాలు గోప్యంగా : రోడ్డు ప్రమాదాలు జరిగితే ఎవరైనా తక్షణమే స్పందించవచ్చని చంద్రశేఖర్ అన్నారు. దీనికోసం పోలీసులు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరమే ఉండదని తెలిపారు. వారికి సంబంధించిన వివరాలు కూడా గోప్యంగా ఉంటాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సాధ్యమైనంత మేర సాయం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటూ ఉంటాయని ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల వారికి వీటిపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని వెల్లడించారు.రూ.1.50 లక్షల వరకు ఉచిత వైద్యం : అతి త్వరలోనే క్యాష్లెస్? ట్రీట్?మెంట్ ఇంప్లిమెంట్? చేస్తామని జేటీసీ వెల్లడించారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాల వల్ల ఆసుపత్రిపాలైన వారి వైద్య సహాయానికి రూ.1.50 లక్షల వరకు ఖర్చును ప్రభుత్వమే చూసుకుంటుంది. హైవేలకు దగ్గరలోని ఆసుపత్రులను ఈ లిస్ట్?లో చేర్చే విధంగా చేస్తున్నామన్నారు. ఈ లిస్ట్?లో ఆసుపత్రి లేకున్నా ప్రథమ చికిత్సను ఉచితంగా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఏడు రోజుల వరకు చికిత్సను అందిస్తుందన్నారు. రిఫ్లక్టర్లపై క్యూఆర్? కోడ్? : మోటర్? వాహనాల నిబంధన ప్రకారం ప్రతి ట్రాన్స్పోర్ట్ వాహనం రేడియం రిఫ్లక్టివ్? స్టిక్కర్స్?ను అతికించాలని ఆయన తెలిపారు.? అయితే చాలా వరకు వాహనాలు దీనిని పాటించడంలేదన్నారు. మరికొన్ని వాహనాలు నకిలీ స్టిక్కర్లు వినియోగిస్తున్నట్లు తేలాయని పేర్కొన్నారు. ఈ రిఫ్లక్టర్?లవల్ల ఆగిఉన్న లారీలు, వాహనాలకు వెనుక నుంచి గుద్దుకునే ప్రమాదాలు అనేకం ఉన్నాయని వివరించారు. అయితే వీటిని ఉపయోగిస్తే వాహనం ఉందనే విషయం ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందన్నారు. వీటిని వినియోగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చన్నారు. రిఫ్లక్టర్లపైన క్యూఆర్? కోడ్? ఉంటుందని దీని మూలంగానే ఇది అసలుదా నకిలీదా అని అధికారులు గుర్తించగలుగుతారని వెల్లడించారు. ఫిట్?నెస్?కోసం కార్యాలయాలకు వచ్చే ప్రతి వాహనం క్యూఆర్? ఆధారిత రిఫ్లక్టర్లను అమర్చితేనే వాటికి ఫిట్?నెస్? చేస్తామని వెల్లడించారు."వాహనదారులకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సులభతరం చేసేందుకు షోరూంల వద్దే దీనికి సంబంధించిన సేవలను ప్రభుత్వం తరలించింది. ఈ కారణంగానే గతంలో మాదిరి రవాణాశాఖ కార్యాలలో రద్దీ చాలా వరకు తగ్గిపోయింది. దీని వల్ల వాహనదారులకూ ఎంతో సమయం ఆదా అవుతుంది. దీనికోసం రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. షోరూంల నుంచే వాహనాలకు సంబంధించిన సమాచారం రవాణాశాఖకు అందుతుంది. వెంటనే అధికారులు వీటికి వీలైనంత త్వరగా ఆమోదముద్ర వేస్తారు. భవిష్యత్తులో మిగతా సేవలను కూడా కార్యాలయాలకు వెళ్లకుండానే అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది." చంద్రశేఖర్, జేటీసీరాష్ట్ర వ్యాప్తంగా అమలు :

వాహనాలకు సంబంధిచిన ట్యాక్స్ పేమెంట్?లు, పర్మిట్?లు, ఇతర సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని వాహన్? పోర్టల్?కు ట్రైనింగ్? ప్రారంభంచామని వెల్లడించారు. మార్చినాటికి వాహన్? పోర్టల్?ను ఏదైనా ఒక ఆర్టీవో కార్యాలయానికి ప్రయోగాత్మకంగా విడుదల చేస్తాం. ఆపై త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం."మధ్యవర్తిత్వ వ్యవస్థకు చెక్ పెట్టాలనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నాం. ఫేస్?లెస్? సేవలు, అన్?లైన్? సర్వీసులు, వంటివి అందిస్తున్నాం. డ్రైవింగ్? లైసెన్స్? రెన్యువల్? చెయ్యాలన్నా స్లాట్? బుక్ చేశాక కార్యాలయానికి వెళ్లి అధికారులను కలవాలి. అలా కాకుండా వస్తుందో రాదో అని మధ్యవర్తులను సంప్రదించవద్దు. అనుమానం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలి." – చంద్రశేఖర్, జేటీసీ భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో సారథి, వాహన్? పోర్టల్?లు అమలులో ఉన్నాయని జేటీసీ తెలిపారు. ఈ పోర్టల్?లను కేంద్ర ప్రభుత్వం నడుపుతోందని చెప్పారు. మన రాష్ట్రంలో సారథి పోర్టల్?ను అన్ని ఆర్టీవో ఆఫీసుల్లో అమలు చేస్తున్నామన్నారు. సారథి అనేది లైసెన్సులకు సంబంధించినది, వాహన్? అంటే రిజిస్ట్రేషన్లకు సంబంధంచినది అని వివరించారు. అన్ని రాష్ట్రాల వాహనాలకు ఒకే విధమైన సేవలు అందించేందుకు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్? సమాచారం అన్ని రాష్ట్రాల వారికి అందుబాటులో ఉంచేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

వాహనాలకు సంబంధిచిన ట్యాక్స్ పేమెంట్?లు, పర్మిట్?లు, ఇతర సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని వాహన్? పోర్టల్?కు ట్రైనింగ్? ప్రారంభంచామని వెల్లడించారు. మార్చినాటికి వాహన్? పోర్టల్?ను ఏదైనా ఒక ఆర్టీవో కార్యాలయానికి ప్రయోగాత్మకంగా విడుదల చేస్తాం. ఆపై త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం."మధ్యవర్తిత్వ వ్యవస్థకు చెక్ పెట్టాలనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నాం. ఫేస్?లెస్? సేవలు, అన్?లైన్? సర్వీసులు, వంటివి అందిస్తున్నాం. డ్రైవింగ్? లైసెన్స్? రెన్యువల్? చెయ్యాలన్నా స్లాట్? బుక్ చేశాక కార్యాలయానికి వెళ్లి అధికారులను కలవాలి. అలా కాకుండా వస్తుందో రాదో అని మధ్యవర్తులను సంప్రదించవద్దు. అనుమానం ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలి." – చంద్రశేఖర్, జేటీసీ

# అన్నారం కొన్రాజ్‌కుంటను కాపాడండి సార్

**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదంలో ప్రజల జీవనాధార కుంట కుంట కట్టను జెసిబి లతో త్రవ్విన అక్రమార్కులు**

**- కబ్జాకు గురవుతున్న కుంట**

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న కుంట పై ఆధారపడిన మత్స్యశాఖ కుటుంబ సభ్యులు**







**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 17 :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో ఉన్న సర్వే నం. 261/7లో సుమారు 6.34 గుంటల విస్తీర్ణంలో ఉన్న కొన్రాజ్‌కుంట అక్రమార్కుల చెరలో చిక్కుకుంది. కుంటను పూర్తిగా చదును చేసి కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు యత్నిస్తున్నారని స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కుంటలోని నీటిని జేసీబీలతో కట్టను త్రవ్వి వెలుపలికి మళ్లించి, అనంతరం మొరం పోసి భూమిని చదును చేయడం ద్వారా కుంటను పూర్తిగా మాయం చేయాలన్న కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ చర్యల వల్ల సుమారు 150 మత్స్యకార కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడింది.మత్స్య శాఖ అధ్యక్షుడు దర్గా వీరస్వామి, అధ్యక్షుడు మొగ్ర యాదగిరి, ప్రధాన కార్యదర్శి రొయ్యపల్లి బాలేష్ మాట్లాడుతు కొన్రాజ్‌కుంటపై ఆధారపడి వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల సమయంలో పరిస్థితిని ఆసరాగా తీసుకుని కొంతమంది అక్రమార్కులు కుంట భూమిని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు. ఇది ప్రజల జీవన హక్కుపై దాడి" అని మండిపడ్డారు.స్థానికులు దర్గా బిక్షపతి, శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ హైడ్రా అధికారులు వెంటనే స్పందించి అక్రమ పనులను నిలిపివేసి కుంటను పరిరక్షించాలి అని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.జీవనాధారమైన కొన్రాజ్‌కుంటను కాపాడాలని, అక్రమ కబ్జాలను వెంటనే అడ్డుకోవాలని స్థానికులు అధికార యంత్రాంగాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో వీరేష్, దేశబోయిన శ్రీనివాస్, దశరథ, మస్కూర్ సంజీవ్, మస్కూర్ వెంకటేష్, దర్గా నరే, చింతగుడి అశోక్, గుండ్ల విజయ్‌కుమార్, మొగ్రో సత్యనారాయణ, దేశభైనా వెంకటేష్, చింతగుడి కుమార్, చింతగుడి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- తెలంగాణ సాధనలో కేసీఆర్ కృషికి సేవలను కొనియాడిన బిఆర్ఎస్ నాయకులు**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీగాదే వెంకటేష్ బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ సూరారం సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన అహర్నిశల కృషి, ప్రజల కోసం అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఆగం భాస్కర్,చింతల తిరుపతి,వడ్ల నర్సింలు,నారాయణ,నీరుడి క్రిష్ణ,శ్రీశైలం,లక్ష్మీనారాయణ, సాయిలు,శ్రీనివాస్,రాజు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లి చెరువులో యువ కార్మికుడి మృతదేహం కలకలం

**- చార్మాస్ కంపెనీ కార్మికుడు షబాజ్ ఆలమ్ మృతి -- మానసిక ఆందోళనలో ఉన్నట్టు స్నేహితుల వెల్లడి**



**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** గుండ్లపోచంపల్లి చెరువు వద్ద మంగళవారం ఉదయం గుర్తుతెలియని యువకుడి మృతదేహం కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. అనంతరం అతడిని అదే ప్రాంతంలో నివసిస్తున్న షబాజ్ ఆలమ్ (21)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు, మృతుని స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బలరాంపూర్ జిల్లాకు చెందిన షబాజ్ ఆలమ్ ఉపాధి నిమిత్తం గుండ్లపోచంపల్లికి వచ్చి, చార్మాస్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అదే కంపెనీలో పని చేస్తున్న తన స్నేహితుడు జుహైబ్ ఖాన్ (22)తో కలిసి ఒకే గదిలో నివసించేవాడు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. కాగా ఇటీవల కొద్ది రోజులుగా షబాజ్ ఆలమ్ మానసిక ఆందోళనలో ఉన్నట్లు అతని స్నేహితులు చెబుతున్నారు. తరచుగా 2--3 రోజుల పాటు ఎక్కడికో వెళ్లి తిరిగి గదికి వచ్చేవాడని సమాచారం. ఈ నెల 13వ తేదీన గది నుండి బయటకు వెళ్లిన అతను తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో గుండ్లపోచంపల్లి చెరువు వద్ద, ఉర్జిత విల్లాస్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా ఒక మృతదేహం కనిపించినట్లు సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న జుహైబ్ ఖాన్ అక్కడికి వెళ్లి మృతదేహాన్ని తన స్నేహితుడు షబాజ్ ఆలమ్‌గా గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో మృతికి గల కారణాలు స్పష్టంగా తెలియరాలేదు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు గుండ్లపోచంపల్లికి బయలుదేరినట్లు తెలిసింది. కుటుంబ సభ్యుల రాకతో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. యువ కార్మికుడి అనుమానాస్పద మృతి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# వాయిదాపడ్డ స్థానాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు - 2 చోట్ల కాంగ్రెస్‌ను వరించిన అదృష్టం

**హైదరాబాద్:** వాయిదా పడిన 11 మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరిగాయి. కూడా ఛైర్మన్, వైస్ ఛైర్మన్ స్థానాలను దక్కించుకు నేందుకు రాజకీయ పార్టీలు సర్వశక్తులా ప్రయత్నాలు చేస్తున్నా యి. పలుచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలు ఆందోళనకు దిగాయి. కోరం లేకపోవడంతో ఈరోజు కూడా 2 చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి.ఇల్లందు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా దొడ్డ కిరణ్‌మిత్ర, వైస్ ఛైర్మన్‌గా పెండేల రాజు ప్రమాణ స్వీకారం చేశారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా టేకు సుదర్శన్‌రెడ్డి ఎంపికయ్యారు. అక్కడ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది.ఇంద్రేశం మున్సిపాలిటీని బీఆర్ఎస్ దక్కించుకుంది. ఛైర్‌పర్సన్‌గా కె. ప్రమీల, వైస్ ఛైర్మన్‌గా హరీశ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావుకా గజ్‌నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బీజేపీ మద్దతుతో హస్తం పార్టీ దక్కించుకుంది. కాగజ్‌నగర్ మున్సిపా లిటీ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ చెందిన షాహిన్ సుల్తానా ఎన్నికయ్యా రు.డోర్నకల్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. జనగామ, తొర్రూర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్ర ఉత్కంఠ మధ్య జనగామ, తొర్రూర్ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బలాబ లాలు సమానంగా ఉన్నాయి. దీంతో అధికారులు లాటరీ తీశారు. లాటరీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఛైర్మన్ అభ్యర్థుల పేర్లు రావడంతో ఆ 2




మున్సిపాలిటీలూ కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. ఈ మేరకు అధికారులు వెల్లడించారు. సుల్తానాబాద్ మున్సి పాలిటీ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్‌గా బిరుదు కృష్ణ, వైస్ ఛైర్‌పర్సన్‌గా పుష్పలత ఎన్నిక య్యారు.జహీరాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ దక్కించుకుంది. ఛైర్మన్‌గా యూనుస్ ఎన్నికయ్యారు. ముగ్గురు స్వతంత్రులు, ఇద్దరు ఎంఐఎం సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎంపీ సురేష్ షెట్కార్ ఓటు వేశారు. కన్నీళ్లు పెట్టుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు : తొర్రూర్ మున్సిపా లిటీ కోల్పోవడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఆందోళనకు దిగిన నేపథ్యంలో ఉద్రిక్తత తలెత్తడంతో దయాకర్ రావును నర్సింహుల పోలీస్ స్టేషన్?కు తరలించారు. మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తానేం సమాధానం చెప్పాలని కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పని చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యుల మధ్య ఘర్షణ కారణంగా ఎన్నిక వాయిదా వేసినట్లురిటర్నింగ్ అధికారి సతీష్ ప్రకటించారు.క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నిక వాయిదా పడింది.ఇరువర్గాల గొడవతో ప్రత్యేకాధికారి సతీష్ కుమార్ ఎన్నిక వాయిదా వేశారు. కోరం వచ్చినా అధికారులు ఎన్నిక నిర్వహించలేదు. ఎన్నిక చేపట్టాలని బీఆర్ఎస్ (10), సీపీఐ (4) సభ్యుల డిమాండ్ చేశారు. మంత్రి వివేక్, ఎంపీ వంశీ పార్టీ అభ్యర్థులతో కలిసి బయటకు వెళ్లారు. ఎన్నికల గదిలో బీఆర్ఎస్ సభ్యులు తమపై దురుసుగా ప్రవర్తించారని వివేక్ ఆరోపించారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోనూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రెండో రోజు కోరం లేకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.నిన్న 105 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల ఎన్నిక : తెలంగాణ రాష్ట్రంలోని పురపాలిక సంఘాల్లో 116 పురపాలక సంఘాల ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇవాళ కూడా పలు చోట్ల తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 81 కాంగ్రెస్ పార్టీ దక్కాయి. బీఆర్?ఎస్? 18 చోట్ల, బీజేపీ ఒక చోట (నారాయణపేట) గెలిచాయి. నాలుగు చోట్ల స్వతంత్రులు (ఆదిలాబాద్, భైంసా, మహబూబాబాద్, జమ్మికుంట) ఛైర్మన్ స్థానాలు దక్కించుకొంటే, మరోచోట

# శివునికి గంజాయి ప్రసాదం రంగంలోకి సీపీ సజ్జనార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** శివరాత్రి పర్వదినం వేళ గంజాయి బ్యాచ్ రెచ్చిపోయింది. దేవాలయం వద్ద శివునికి గంజాయిని ప్రసాదంగా సమర్పించ బోయారు కొందరు ప్రబుద్ధులు. అంతేకాదు.. దీనిని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. సదరు వ్యక్తుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయా న్ని నేరుగా హైదరాబాద్ నగర పోలీస్ కమిష నర్ వీసీ సజ్జనార్‌కి దృష్టికి తీసుకెళ్లారు.



ఈ వ్యవహా రంపై సీరియస్‌గా స్పందించిన సీపీ సజ్జనార్.. వీడియోలోని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు.. సదరు గంజాయి బ్యాచ్‌ను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని శంషాబాద్ ధర్మగిరి దేవాలయం వద్ద మహా శివునికి గంజాయిని ప్రసాదంగా పెడుతున్నామంటూ కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడికి అందరూ కొబ్బరికాయ కొడితే.. తాము ప్రత్యేకంగా గంజాయి పెడుతున్నామంటూ వీడియోలో వివరించారు. దీనిని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు.. నగర సీపీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో వీడియోను పరిశీలించి.. సదరు యువకులు బడంగ్‌పేట్‌కు చెందిన చరణ్‌తోపాటు అతడి స్నేహితులుగా పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ తరహా రీల్స్ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని యువకులను నగర సీపీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు.

# తెలంగాణ జాతికి న్యాయం చేయాలనే సంకల్పం కేసీఆర్‌ను ముందుకు నడిపించింది

**హైదరాబాద్:** కేసీఆర్ తెలంగాణ కోసం జెండా ఎత్తినప్పటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే కేసీఆర్ సాహసం, చరిత్ర తెలుస్తదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేటీఆర్ తెలంగాణ భవన్‌లో జరిగిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ కోసం ఉద్యమం ప్రారంభించినప్పుడు రాష్ట్రంలో ఓ వైపు టీడీపీ, మరొక వైపు నూరేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్, మరో జాతీయ పార్టీ బీజేపీ.. మూడు బలమైన రాజకీయ శక్తులను ఢీకొనాలంటే చాలా సాహసం కావాలి. ఒక రకంగా చెప్పాలంటే సాహసం కాదు, దుస్సాహసం. మీడియా పవర్ లేదు, మనీ పవర్ లేదు, మజిల్ పవర్ లేదు, కుల బలం లేదు, ధన బలం లేదు. ఆనాడు ఉన్నదల్లా ఒక్కటే.. తెలంగాణ జాతికి న్యాయం చేయాలనే సంకల్పం, ఆ తెలంగాణ నినాదంలో ఉన్న న్యాయం, ధర్మం.. ఇది మాత్రమే కేసీఆర్‌ను మొండి ధైర్యంతో, ఉక్కు సంకల్పంతో ముందుకు నడిపించినాయి. తర్వాత జరిగిన 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం మీకు తెలుసు, కేసీఆర్ త్యాగం మీకు తెలుసు, కేసీఆర్ పోరాటం తెలుసు, కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు ఉద్యమించి తెలంగాణ సాధించుకున్న తీరు కూడా ప్రజలకు తెలుసు. తదనంతరం 10 ఏళ్లు అద్భుతంగా రాష్ట్రాన్ని పరిపాలించారన్నా రు కేటీఆర్.ఆనాడు మాకు ఒకసారి ఒక సందర్భంలో అరుణ్ జైట్లీ చెప్పారు ఢిల్లీలో 'జనరల్ గా నాయకులు అయితే బెస్ట్ అజిటేటర్స్ (ఉద్యమకారులు) ఉంటారు లేదా మంచి అడ్మినిస్ట్రే టర్స్ (పరిపాలకులు) ఉంటారు. కానీ మీరు అదృష్టవంతులు అయ్యా, బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ కేసీఆరే, బెస్ట్ అజిటేటర్ కూడా కేసీఆరే. అది మీ అదృష్టం' అన్నారు. అట్లా 10 ఏళ్లు అద్భుతంగా రాష్ట్రాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్, దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలిపిన నాయకుడు కేసీఆర్. కానీ ఈ మధ్యన, మరి మనం ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కొంతమంది మాట్లాడుతున్నారు. ఇష్టం వచ్చినట్టుగా మన నాయకుడిని తూలనాడుతున్నారు, ఇష్టం వచ్చినట్టుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు.జాతి మీద, జాతి గౌరవం మీద ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతా ఉన్నారు. నేను వారికందరికీ ఒకటే చెప్తా



ఉన్నాతెలంగాణ మట్టితో మమేకమైన వాడికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వాడికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి అడుగు వేసిన వాళ్లకి మాత్రమే జాతి అంటే ఏంటో తెలుస్తుంది, జాతి గౌరవం అంటే ఏంటో తెలుస్తుందన్నారు కేటీఆర్.సకల జనులు స్వరాష్ట్ర సమరంలో తెగించి కొట్లాడుతున్నప్పుడు, ప్రాణాలకు తెగించి మన నాయకుడు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు, సమైక్యాంధ్ర వాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలవదు, నీతి తెలవదు. లాఠీ దెబ్బలు తిన్నోళ్లకు, జైళ్లకు పోయినోళ్లకు, తుపాకులకు ఎదురుపడి నిలబడ్డోళ్లకు జాతి అంటే ఏంటి..? జాతి అస్తిత్వం అంటే ఏంటో తెలుస్తది..? ఉద్యమకారుల మీదికి తుపాకులు తీసుకొని ఆ రోజు దాడికి వెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎట్లా తెలుస్తది..? రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే, ఆత్మాభిమానం అనేది ఎక్కడన్నా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏందో, జాతి చరిత్ర అంటే ఏందో తెలుస్తది. కానీ జై తెలంగాణ నినాదం ఇయ్యడానికే భయపడేటోళ్లకు, కిరాయి సర్కార్‌కు తెలంగాణ సోయి లేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలవదన్నారు.జల్, జంగల్, జమీన్ అని కొట్లాడిన కొమురం భీముడి జాతి మాది.. అడుగుతున్నారు కొంతమంది.. కేసీఆర్ ఏ జాతికి నువ్వు జాతి పిత.. ఏ జాతి అని మాట్లాడుతున్నావు..? వాడికి నేను చెప్తా ఉన్నా.ఏ జాతి అని అవాకులు చెవాకులు పేలుతున్న అల్లుడికి, అల్లుల్లకు చెప్తా ఉన్నా రాజ్యతంత్రం నడిపిన రాణి రుద్రమ్మ జాతి మాది.జల్, జంగల్, జమీన్ అని కొట్లాడిన కొమురం భీముడి జాతి మాది. అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క సారలమ్మల జాతి మాది.కోటల మీద జెండా ఎగరేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న జాతి మాది.భూస్వాముల దోపిడీ మీద పోరాడిన దొడ్డి కొమురయ్య జాతి మాది. బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ జాతి మాది. సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ జాతి మాది. సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగరేసిన తుర్రేబాజ్ ఖాన్ జాతి మాది. ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ జాతి మాది. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని చెప్పిన దాశరథి జాతి మాది.1952లో "గైర్ ముల్కీ గో బ్యాక్" అని నెత్తుటి త్యాగాలు చేసిన విద్యార్థి అమరవీరుల జాతి మాది.69లో కర్కశ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి 369 మంది అసువులు బాసిన యువ కిశోరాల జాతి మాది. మలిదశ ఉద్యమంలో ఢిల్లీ మెడలు వంచిన తెలంగాణ జాతి మాది. అణువణువునా ఆత్మగౌరవం తొణికిసలాడే జాతి మాది. నీతి ఉన్న, రీతి ఉన్న తెలంగాణ జాతి మాది. కానీ వాడికేం తెలుస్తది మన జాతి గురించి... వాడిలా ఢిల్లీకి సలాం కొట్టి బతికే సామంతులం మేము కాదు. నిటారుగా నిలబడ్డ వెన్నెముక ఉన్న తెలంగాణ భూమి పుత్రులం, ఆ జాతి మాది. సామంతుల జాతి కాదు స్వతంత్రుల జాతి మాది. బానిసకు ఒక బానిసకు ఒక జాతి కాదు, గిరి గీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. ఢిల్లీకి ఇస్తే ఎగిరే కీలుబొమ్మల జాతి కాదు మాది. అధిష్టానం ఆడిస్తే ఆడే తోలుబొమ్మల జాతి కాదు మాది. తెగువ ఉన్న, పౌరుషం ఉన్న భూమి పుత్రుల జాతి మాది. కిరాయి వాళ్ల పంచన చేరి కిరాయి బతుకు బతికే జాతి కాదు మాది. సోయి ఉన్న, సొంత శక్తి ఉన్న జాతి మాదని కేటీఆర్ అన్నారు."ఏ జాతి నీది? ఏ జాతికి జాతిపిత?" అని అడిగిన సన్నాసికి ఇవన్నీ చెప్తా ఉన్నా. తెలంగాణలో రెండే జాతులు ఉన్నాయి. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండవది తెలంగాణ ద్రోహుల జాతి. మాది ఫైటర్ల జాతి, మీది ట్రెయిటర్ల (ద్రోహుల) జాతి. మాది కేసీఆర్ లాంటి ఫైటర్ల జాతి, నీది మరి ట్రెయిటర్ల జాతి'గుర్తుపెట్టుకో.. కేసీఆర్ ఎన్నడూ చెప్పుకోలేదు నేను జాతిపితనని. ప్రజలు పిలుచుకున్నారు. .

# క్యాతనపల్లిలో హైటెన్షన్ మంత్రి వివేక్, ఎంపీ వంశీ కార్లపై రాళ్ల దాడి

**మంచిర్యాల జిల్లా :** తెలంగాణలో మున్సిపాలిటీల్లోని ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నికలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. సోమవారం వివిధ కారణాలతో వాయిదా పడిన మున్సిపాలిటీల్లో ఇవాళ ఉదయం అధికారులు ఎన్నికకు ఏర్పాటు చేశారు. అయితే ఈ ఎన్నిక పలు చోట్ల ఉద్రిక్తతలకు దారి తీసింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక రసాభాసగా మారింది. ఎక్స్ అఫీషియో హోదాలో తమ ఓటు హక్కు వినియోగించుకోవటానికి క్యాతనపల్లి చేరుకున్న



కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ వంశీ కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో మంత్రి వివేకా కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. పరిస్థితి అదుపు తప్పటంతో పోలీసులు లాఠీచార్జి చేసి వారిని చదరగొట్టారు. ఈ ఘటనలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు.ఇక రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీలోనూ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్, అధికార కాంగ్రెస్ పార్టీల మధ్య పోటాపోటీ నెలకొనడంతో ఎన్నిక రసవత్తరంగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ సభను హోరెత్తించారు.హాలులోని కుర్చీలను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే రంగంలోకి దిగి గొడవను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట, లోపల భారీగా పోలీసులను మోహరించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం అధికారులు ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. చేతులెత్తి ఛైర్మన్‌ను ఎన్నుకోవాలని సూచించారు. అయితే అందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రహస్య ఓటింగ్ నిర్వహించాలని పట్టుబట్టారు. ఎన్నికల నియమావళి ప్రకారమే ఓటింగ్ జరగాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు గొడవకు దిగటంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరు పార్టీల మధ్య ఘర్షణలు జరుగుతున్నప్పటికీ.. రిటర్నింగ్ అధికారి ఓటింగ్ ప్ర క్రియను కొనసాగించారు. భారీ పోలీసు బందోబస్తు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. ఇబ్ర హీం పట్నం మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మూడో వార్డు మెంబర్ సుదర్శన్ రెడ్డి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ ఎన్నిక ఈనెల 20కి వాయిదా వేశారు.


# ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ రంజాన్ నెలలో గంట ముందే వెళ్లేందుకు అనుమతి

**హైదరాబాద్:** ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం త్వరలోనే ప్రారంభం కానుంది. ఈనెల 19వ తేదీన ప్రారంభం కానున్న రంజాన్ నెల .. వచ్చే నెల 20వ తేదీ వరకు కొనసాగనుంది. అయితే ఈ రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్షను పాటిస్తారు. ఈ నేపథ్యంలోనే రంజాన్ నెల సందర్భంగా.. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ భారీ శుభవార్తను చెప్పింది. రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లిం ఉద్యోగులు నెలరోజుల పాటు రోజూ గంట ముందే వెళ్లేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.రాష్ట్రంలో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్, టీచర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు.. బోర్డులు, కార్పొరేషన్ల ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ మినహాయింపు ఉంటుందని ప్రకటించారు. ఈ ముస్లిం ఉద్యోగులు తమ ఆఫీసులు, స్కూళ్ల నుంచి ఒక గంట ముందుగానే ఇంటికి బయల్దేరేందుకు ఈ నెల రోజులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.రంజాన్ నెల ప్రారంభం కానున్న ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 20వ తేదీ వరకు ఈ అమల్లో ఉంటుందని వెల్లడించారు. దీనికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు మంగళవారం ఉత్తర్వులు వెలువరించారు. ఇక రంజాన్ సందర్భంగా.. రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులు స్వాగతించారు.




# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక రద్దు : హైకోర్టు స్టేతో మారిన సమీకరణాలు

**రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి17 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ దాదాపు పూర్తయిన తరుణంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులతో ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అదృశ్యం కావడమే ఈ ఎన్నిక వాయిదాకు కారణంగా తెలుస్తోంది. తన తండ్రిని ఎవరో కిడ్నాప్ చేశారని యాదగిరి కుమారుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. యాదగిరిని ఎల్లుండి తమ ముందు హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు ఛైర్మన్




ఎన్నికపై స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.కౌన్సిల్ హాల్లో అనూహ్య పరిణామాలు..ఒకవైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే, ఇబ్రహీంపట్నం కౌన్సిల్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీఆర్ఎస్‌కి చెందిన టేకుల సుదర్శన్ రెడ్డిని 15 మంది కౌన్సిలర్లు ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. వైస్ ఛైర్మన్ ఎన్నిక శుక్రవారానికి వాయిదా పడింది. ఈ క్రమంలో కిడ్నాప్ అయ్యారని భావించిన కౌన్సిలర్ యాదగిరి.. ఎన్నిక ప్రక్రియ ముగిసిన వెంటనే అనూహ్యంగా కౌన్సిల్ హాల్లో ప్రత్యక్షమయ్యారు. సరిగ్గా ఛైర్మన్ పేరును అధికారికంగా ప్రకటించాల్సిన సమయంలో హైకోర్టు స్టే ఉత్తర్వులు అందడంతో అధికారులు ఇబ్రహీంపట్నం ఎన్నికను నిలిపివేశారు.

# ఎర్రబెల్లి దయాకర్ రావు కంటతడి లాటరీలో కాంగ్రెస్‌కు వరించిన అదృష్టం!

**తొర్రూరు :** తెలంగాణలోని తొర్రూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక నేడు (ఫిబ్రవరి 17, 2026) తీవ్ర ఉత్కంఠ మధ్య ముగిసింది. హోరాహోరీగా సాగిన ఈ రాజకీయ పోరులో అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. తన రాజకీయ ఇలాకాగా భావించే తొర్రూరులో మున్సిపాలిటీ చేజారడంతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై కంటతడి పెట్టుకున్నారు.బలాబలాలు సమానం -- లాటరీతో నిర్ణయంతొర్రూరు మున్సిపాలిటీలోని మొత్తం 16 వార్డులకు గాను బీఆర్ఎస్ 9 వార్డుల్లో, కాంగ్రెస్ 7 వార్డుల్లో విజయం సాధించాయి. అయితే, కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ కడియం కావ్యల ఎక్స్-అఫీషియో ఓట్లు తోడవడంతో కాంగ్రెస్ బలం 9కి పెరిగింది. రెండు పార్టీల బలాలు 9-9తో సమానం కావడంతో అధికారులు లాటరీ పద్ధతిని ఆశ్రయించారు. అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణ్‌ను వరించడంతో ఆయన ఛైర్మన్‌గా ఎంపికయ్యారు.ఎర్రబెల్లి



భావోద్వేగం -- పోలీసుల అరెస్ట్ఈ ఫలితం వెలువడిన వెంటనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ కడియం కావ్యకు ఇక్కడ ఎక్స్-అఫీషియో ఓటు హక్కు లేదని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని ఆయన ఆరోపించారు.మరోవైపు.. తొర్రూరు మున్సిపల్ ఆఫీస్ దగ్గర బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు దిగారు. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో మెంబర్‌గా అనర్హురాలంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ తమను బెదిరించారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు.కంటతడి: "రేయింబవళ్లు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలి?" అంటూ మీడియా సాక్షిగా ఆయన ఏడ్చేశారు.అరెస్ట్: ఎన్నికల కేంద్రం వద్ద బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని నర్సింహులుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో)కాంగ్రెస్ దౌర్జన్యాలపై మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి( ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ల దౌర్జన్యం, ఇబ్రహీం పట్నం ఎన్నిక స్టే అంశం పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..116 మున్సిపాలిటీ ,7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరిగాయి. విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేసి, దాడులు చేశారని మండిపడ్డారు. ఎన్నికలు సజావుగా జరగలేదు.ఛైర్మన్ ఎన్నికలో సైతం దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జనగామలో మహిళా కౌన్సిలర్ చేయి పట్టి లాగారు. వాళ్లకు అనుకూలంగా ఉంటే అనౌన్స్ చేస్తున్నారు. లేదంటే దాడులు, వాయిదాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం నామ్ కే వాస్తే గా ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్నిక అయ్యాక కోర్టు స్టే అని ఆపారు.దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందన్నారు. 30 మున్సిపాలిటీ లో హంగ్ వచ్చినా ఇష్టానుసారంగా ప్రవర్తించారు. పోలీసులను ఉపయోగించి వాళ్లకు అనుకూలంగా ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. గవర్నమెంట్ సంస్థ లాగా ఎన్నికల సంఘం మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# జగన్ కుటుంబమే తిరుమల పవిత్రతని దెబ్బతీసింది అచ్చెన్నాయుడు ధ్వజం.



**అమరావతి, ఫిబ్రవరి17 :** శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆందోళనపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ మాత్రం సంబంధం లేని అంశాలని సభ దృష్టికి తీసుకొచ్చి.. సభలో పెద్ద డ్రామా సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లపై పగబట్టినట్టుగా వైసీపీ సభ్యులు ప్రవర్తిస్తున్నారని ఫైర్ అయ్యారు. హెరిటేజ్‌కు, తిరుపతి లడ్డూకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సంబంధం లేని సంస్థను తిరుపతి లడ్డూ వివాదంలోకి తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తున్నాం ఓని దుయ్యబట్టారు.తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. .తిరుమల పవిత్రతను దెబ్బతీసింది ఎవరని చిన్న పిల్లలను అడిగినా చెబుతారని అచ్చెన్నాయుడు అన్నారు. తిరుమల పవిత్రతను వైసీపీ నేతలు, జగన్ కుటుంబం దారుణంగా దెబ్బతీసిందని ధ్వజమెత్తారు. జగన్ బాబాయే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఒప్పుకొన్నారని ప్రస్తావించారు. చేసిన తప్పిదానికి లెంపలేసుకోవాల్సింది పోయి.. ఇంకా వెనకేసుకొచ్చి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆధారాలు ఉంటే చూపిం చాలని వైసీపీ సభ్యులను చైర్మన్ కోరాలని అన్నారు.హిందూ సమాజం. జగన్ అండ్ కోను ఛీకొడు తోంది..తిరుమల లడ్డూ విషయంలో. యావత్ హిందూ సమాజం జగన్ అండ్ కోను ఛీకొడుతోందని అచ్చెన్నాయుడు అన్నారు. సభను పక్కదారి పట్టిం చాలనే ఉద్దేశంతో వైసీపీ సభ్యులు ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ దేవుళ్ళు, హిందూ భక్తులపై జగన్‌తో సహా వైసీపీ నేతలు పగపట్టారని ఆగ్రహించారు. హిందూ సాంప్రదాయాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని, వైసీపీ నేతల తీరుని ప్రతి ఒక్కరూ ఖండించాలని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## తాడిపత్రిని టెంపుల్ సిటీగా మారుద్దాం



**తాడిపత్రి(అనంతపురం):** తాడిపత్రి నియోజకవర్గాన్ని టెంపుల్ సిటీ ఆఫ్ రాయలసీమగా మారుద్దామని మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుగ్గరామలింగేశ్వరస్వామి, చింతల వెంకటరమణస్వామి, ఆలూరుకోన రంగనాథస్వామి, అశ్వత్థనారాయణ స్వామి, చక్రభీమలింగేశ్వరసామి ఆలయాలు ఇక్కడ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు అని తెలిపారు. ఆయా ఆలయాలకు సంబంధించి తిరునాళ్లు కూడా బాగగా జరుగుతున్నాయన్నారు.ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పన కోసం ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి చాల కష్టపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే దేవదాయ శాఖ అధికారులు, టీటీడీ అధికారులతో కూడా చర్చించినట్లు వెల్లడించారు. దాదాపు రూ.8కోట్లు కావాలని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆలయాల వద్ద గదుల నిర్మాణానికి దాతలు చాల మంది ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ భారీగా నగలు, నగదు అపహరణ



**గుంటూరు, ఫిబ్రవరి 17:** పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ జరిగింది. గుంటూరు జిల్లా చింతలపూడిలోని నివాసంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చొరబడి చోరీకి పాల్పడ్డారు. దాదాపు 50 తులాల బంగారం, 10 కిలోల వెండి నగలు, రూ. లక్ష నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటనపై చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.ఘటనా స్థలిలో ఆధారాల సేకరించడంతో పాటు, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. చింతలపూడిలోని నివాసంలో ఎమ్మెల్యే తల్లి ఉంటున్నారు. కాగా.. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఇంట్లో చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

## మార్చి 16నుంచి పట్టాలెక్కనున్న తిరుపతి-పూరి సరికొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లు



**తిరుపతి:** వచ్చేనెల 16నుంచి తిరుపతి-పూరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు సరికొత్తగా (ఎరుపు రంగు) పట్టాలెక్కనున్నాయి. తమిళనాడు పెరంబదూర్‌లో తయారైన ఓ రైలు సోమవారం సాయంత్రం తిరుపతి నుంచి రేణిగుంట మీదుగా నూతన కాంతులతో కళకళలాడుతున్న గ్రీన్ ఇంజన్, ఎరుపురంగులో ఉన్న 20 బోగీల తో దూసుకెళ్లింది. అందులో పైలట్లు, వెనుక సిగ్నల్‌మెన్ తప్ప ప్రయాణికు లెవ్వరులేరు. ఖాళీగా దూసుకెళుతుండడం చూపరులను ఆకట్టుకుంది.ప్రయోగాత్మకంగా కొన్ని కిలోమీటర్లు నడపడంతో పాటు ఎక్కడి నుంచి ప్రవేశపెట్టాలో ఆ ప్రాంతానికి ముందుగానే చేర్చే క్రమంలో ఆ రైలు పరుగులు పెట్టిందని అధికారులు తెలిపారు. 17480 నెంబర్‌తో ప్రతినిత్యం ఉదయం 11.05గంటలకు తిరుపతి నుంచి పూరికి బయల్దేరుతుంది. అలాగే రాత్రి 17479 నెంబర్‌తో రాత్రి 8.05గంటలకు తిరుపతికి చేరుకొని ఆగుతుంది. ఇలా మొత్తం నాలుగు రైళ్లు నడుస్తూ ప్రతిరోజు నిర్దేశిత సమయానికి రాకపోకలు సాగిస్తాయి.

# విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్



**అమరావతి, ఫిబ్రవరి 17:** ఏపీ శాసనసభలో బడ్జెట్‌పై చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేదిగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. మూలధన వ్యయాన్ని భారీగా పెంచడం ద్వారా ఆస్తులు సమకూరుతాయన్నారు. రెవెన్యూ లోటును తగ్గించడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తుపై నమ్మకం పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంచారని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు 50 వేల కోట్లకు పైగా కేటాయించడం ద్వారా ఇది నిజమైన రైతు ప్రభుత్వమని నిరూపించారని పుల్లారావు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 6 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారని తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే చర్యలు తీసుకున్నారని, రైతు నష్టపోతే రాష్ట్రం నష్టపోతుందని ఆయన అన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి రూ.91 వేల కోట్లు కేటాయించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థికి రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. అత్యధిక సామాజిక భద్రత పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. పరిశ్రమలు, ఐటీ కంపెనీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారన్నారు. అప్పుల చీకట్లో ఆశాదీపంగా వెలిగిన బడ్జెట్ ఇద ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు సభకు రాకపోతే జీతాలు కట్ ప్రజలు రీకాల్ చేయాలి



**అమరావతి, ఫిబ్రవరి 17:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు (మంగళవారం) గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఉదయం సభ ఆలస్యంగా ప్రారంభమైందని, దీనికి కారణం సాఫ్ట్‌వేర్ సమస్య అని వెల్లడించారు. 'టెక్నికల్ ప్రాబ్లెమ్ వచ్చినప్పుడు ఎవరు ఏం చేయగలరు వైసీపీ వాళ్లు ఏదైనా రాజకీయం చేస్తారు. ఇంతకు ముందు ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవి. ఇప్పుడు వెనకాల నుంచి గుంతలు తవ్వుతున్నారు' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. అయితే కోరం పూర్తిగా ఉందని, చాలా మంది సభ్యులు సమయానికి హాజరయ్యారని స్పీకర్ అయ్యన్న తెలిపారు. డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందన్నారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాకుండా సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా నమోదవుతోందని చెప్పారు. శాసనసభకు రాని వైసీపీ ఎమ్మెల్యేలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. 'విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలి. శాసనసభకు రావటం ఎమ్మెల్యేల విధి. కొందరు అసలు సభకే రాకుండా జీతభత్యాలు తీసుకోవటం తగదు. వారికి జీతం కట్ చేయాలి' అని స్పష్టం చేశారు. ఉద్యోగులు రాకపోతే జీతాలు కట్ చేసి చర్యలు తీసుకునే నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించకూడదని స్పీకర్ ప్రశ్నించారు. విశాఖపట్నంలో జరిగిన సభలో ఈ విషయం ప్రస్తావించగా 80 శాతం ప్రజలు తనతో ఏకీభవించారని స్పీకర్ తెలిపారు. లక్నోలో జరిగిన స్పీకర్ల సమావేశంలో జీతాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాని వాళ్లను రీకాల్ చేయాలని సూచించానని చెప్పారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని, మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. చిన్న పిల్లల మాక్ అసెంబ్లీ అద్భుతంగా జరిగిందని స్పీకర్ తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల కంటే వారే బాగా మాట్లాడారని స్పీకర్ ప్రశంసించారు. ప్రస్తుతం పాఠశాలల నుంచి దాదాపు 200 అప్లికేషన్లు వచ్చాయన్నారు. విశాఖ నుంచి రాయలసీమ వరకు వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు అసెంబ్లీని చూడడానికి వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## వేంకటేశ్వరస్వామితో ఆటలాడే వారెవరూ బతికి బట్టకట్టలేదు స్వామి శ్రీనివాసనంద సరస్వతి ఫైర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి17 :** జగన్ హయాంలో హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివా సనంద సరస్వతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో స్వామి వారికి 20 కోట్ల కల్తీ లడ్డూలను ప్రసాదంగా సమర్పించారని.. ఇది మహా అపచారమని ఆందోళన వ్యక్తం చేశారు. (మంగళవారం) విశాఖపట్నంలో స్వామి శ్రీనివాసనంద సరస్వతి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. వైసీపీ హయాంలో చారిత్రాత్మకమైన తప్పిదం జరిగిందని అన్నారు.స్వామీజీలను విమర్శిస్తున్నారు.తప్పును సరిదిద్దుకోకుండా వైసీపీ నేతలు ఇప్పటికీ స్వామీజీలను విమర్శిస్తూ.. టార్గెట్ చేస్తున్నారని స్వామి శ్రీనివాసనంద సరస్వతి ధ్వజమెత్తారు. అపచారం కారణంగా స్వామివారికి ఆగ్రహం కలగకుండా.. అనుగ్రహం కలిగేలా ఏమి చేయాలో ఈరోజు రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించామని తెలిపారు. విజయవాడలో త్వరలో ప్రాయశ్చిత కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వివరించారు. విజయవాడలో జరిగే ప్రాయశ్చిత్త కార్యక్రమం తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. స్వామి వారి అనుగ్రహం వల్లే.. కల్తీ లడ్డూలు తిన్నా ఎవరికీ ఏమీ జరగలేదని చెప్పుకొచ్చారు.స్వామిని క్షమించమని కోరతాం.కొంతమంది చేసిన దుర్మార్గపు పనికి.. స్వామి వారిని క్షమించమని కోరతామని స్వామి శ్రీనివాసనంద సరస్వతి అన్నారు. అందరూ స్వామి వారికి ముడుపులు కట్టి.. ఒకేసారి గోవింద నామస్మరణ చేస్తామని తెలిపారు. విజయవాడలో జరిగే ప్రాయశ్చిత కార్యక్రమానికి సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ని, మంత్రుల దంపతులను ఆహ్వానిస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులను కూడా ఆహ్వానిస్తామని అన్నారు. వేంకటేశ్వరస్వామితో ఆటలాడే వారు ఎవరూ ఇంతవరకు బతికి బట్ట కట్టలేదని హెచ్చరించారు. తమ సవాల్‌కు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఎందుకు స్పందించట్లేదని స్వామి శ్రీనివాసనంద సరస్వతి ప్రశ్నించారు.

# రాళ్లపాడు రిజర్వాయర్‌పై సభ్యుల ప్రశ్న మంత్రి సమాధానం ఇదే



**అమరావతి, ఫిబ్రవరి 17:** ఏపీ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ప్రకాశం జిల్లాలోని రాళ్ళపాడు రిజర్వాయర్, ఎడమ కాలువ పనుల పురోగతిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇచ్చారు. రాళ్ళపాడు రిజర్వాయర్ 1.10 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో 16 వేల ఎకరాలకు సాగు, 116 గ్రామాలకు తాగు నీరందిస్తోందని తెలిపారు. కుడి కాలువ ద్వారా 14,500 ఎకరాలు, ఎడమ ప్రధాన కాలువ 1500 ఎకరాలకు సాగునీరు అందుతోందని మంత్రి వివరించారు.నాడు టీడీపీ ప్రభుత్వం రాళ్ళపాడు ఎడమ ప్రధాన కాలువ విస్తరణకు రూ.36.50 కోట్ల నిధులు కేటాయించి పనులు చేట్టినట్లు తెలిపారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం పనులను రద్దు చేసి, టెండర్లను ప్రీక్లోజర్ చేసిందని విమర్శించారు. నాటి వైసీపీ ప్రభుత్వంలో రిజర్వాయర్ గేట్ల మరమ్మత్తులకు, గ్రీజు పెట్టడానికి, మెయింటెన్స్ పనులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2024 డిసెంబర్‌లో కుడి కాలువకు నీరువదిలేందుకు స్టాఫ్ లాగ్ గేట్లు ఎత్తేందుకు ప్రయత్నిస్తే, గేటు లేవని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వాయర్ నిండుగా ఉన్నా, సకాలంలో నీరందక రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు మంత్రి. వైజాగ్, పోలవరం నుంచి ట్రబుల్ షూటర్ పరశురామిరెడ్డి వంటి నిపుణులను తీసుకొచ్చినా స్టాప్ లాగ్ గేటు ఎత్తలేకపోయారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి, మోటార్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరందించామని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రూ.2.54 కోట్లతో రాళ్ళపాడు గేట్ల మరమ్మత్తులు, కాలువ పనులు చేసి ఆయకట్టు రైతులకు సకాలంలో సాగు నీరందిస్తోందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో చిన్న నీటి పారుదల చెరువులు, కాలువల అభివృద్ధి కోసం రూ.10.86 కోట్లతో మొత్తం 190 పనులు చేపట్టామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## దారుణం.. బాలికను హత్య చేసి డ్రమ్ములో కుక్కిన సైకో



**అన్నమయ్య జిల్లా, ఫిబ్రవరి 17:** మదనపల్లిలో ఏడేళ్ల బాలిక రిషిక ప్రియ దారుణ హత్యకు గురైంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సోమవారం సాయంత్రం నుంచి బాలిక కనిపించకుండా పోయింది. అయితే, ఆమె ఇంటి పక్కనే నివసించే ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి బాలికను తన ఇంటికి తీసుకెళ్లాడు. బాలికను కిరాతకంగా హత్య చేసి.. ఆపై మృతదేహాన్ని డ్రమ్‌లో కుక్కాడు. బాలిక కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళన చెందిన తల్లిదండ్రులు చుట్టుపక్కల అంతా వెతికారు. అయినప్పటికీ బాలిక ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా.. చిన్నారిని పక్కింటి వ్యక్తి తీసుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో ఆ ఇంట్లోకి వెళ్లి చూడగా.. బాలిక శవమై కనిపించింది. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కూతురు విగత జీవిగా కనిపించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చిన్నారి మృతితో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. కాగా, నిందితుడు ఒక సైకో అని పోలీసులు నిర్ధారించారు.

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు



**అమరావతి:** రెండు దశాబ్దాలుగా ఉత్కంఠ రేపుతున్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీ () అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి వై. శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని (డిశ్చార్జ్) ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం (ఫిబ్రవరి 17, 2026) కొట్టివేసింది. గతంలో ఆమె పిటిషన్‌ను తిరస్కరిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది.సీబీఐ కీలక ఆరోపణలుమైనింగ్ బారన్ గాలి జనార్దన్ రెడ్డికి చెందిన ఓఎంసీకి అక్రమంగా లీజులు కట్టబెట్టడంలో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని సీబీఐ () తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గనులను సొంత పరిశ్రమ అవసరాలకు మాత్రమే కేటాయించాలి. కానీ, శ్రీలక్ష్మి తన అధికార పరిధిని మించి ప్రభుత్వ ఉత్తర్వుల నుండి 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని సీబీఐ వాదించింది.శ్రీలక్ష్మి పదవిలో ఉన్న కాలంలోనే ఆమె మరిది పేరుతో భారీగా అక్రమాస్తులు కూడబెట్టారని, ఇవన్నీ మైనింగ్ కేటాయింపులకు ప్రతిఫలంగా వచ్చినవేనని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనివల్ల నిందితులు ఖనిజాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుని ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల నష్టం చేకూర్చారని సీబీఐ స్పష్టం చేసింది.పొరపాటును సవరించిన సుప్రీంకోర్టుఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. గతంలో ఈ కేసును వేరే కేసుగా భావించి పొరపాటున స్టే ఇచ్చామని, ఇప్పుడు ఆ పొరపాటును సవరిస్తున్నామని న్యాయమూర్తి పేర్కొన్నారు. తాత్కాలికంగా లభించిన ఆ స్టేను నిందితులు ఇన్నాళ్లూ అనుభవించారని , కానీ ఇకపై విచారణను ఎదుర్కోవాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో శ్రీలక్ష్మిపై సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ ముమ్మరం కానుంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు గాలి జనార్దన్ రెడ్డి సహా పలువురికి జైలు శిక్షలు ఖరారైన నేపథ్యంలో, ప్రస్తుతం ఏపీలో కీలక బాధ్యతల్లో ఉన్న శ్రీలక్ష్మికి ఈ తీర్పు ఒక పెద్ద గండంగా మారింది. ఆమె వెంటనే సీబీఐ కోర్టు ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.

# మ్యాచ్‌లో రచ్చ తగ్గకముందే మరోసారి గొడవపడిన కుల్దీప్,




టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా మరోసారి పాకిస్థాన్‌ను ఓడించింది. ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, భారత్ పూర్తిగా ఏకపక్షంగా పాకిస్థాన్‌ను 61 పరుగుల తేడాతో ఓడించి సూపర్ 8లో చోటు సంపాదించింది. ఈ మ్యాచ్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చిన ఇషాన్ కిషన్, జస్‌ప్రీత్ బుమ్రా చాలా మంది దృష్టిని ఆకర్షించారు. అయితే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా వెలుగులోకి వచ్చాడు. హార్దిక్ పాండ్యా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో జరిగిన ఘర్షణ కారణంగా ఇది జరిగింది. ఆ ఘర్షణ ఒక రోజు తర్వాత, సూర్య, కుల్దీప్ మళ్ళీ ఢీకొన్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆదివారం ప్రేమదాస స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 18 ఓవర్లలో కేవలం 114 పరుగులకే పాకిస్థాన్‌ను ఆలౌట్ చేసింది. మ్యాచ్ తర్వాత, భారత ఆటగాళ్లందరూ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటుండగా ఓ సంఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. హార్దిక్ పాండ్యా కోపంగా కుల్దీప్ యాదవ్‌తో మాట్లాడుతుండగా కనిపించింది. నిరాశ చెందిన కుల్దీప్ ముందుకు వచ్చి సూర్యకుమార్ యాదవ్ దగ్గరికి వచ్చాడు. కానీ అతను సరిగ్గా కరచాలనం చేయలేదు. ఇది కెప్టెన్‌కు కోపం తెప్పించింది. అతను కుల్దీప్‌పై కూడా తన కోపాన్ని వెళ్లగక్కాడు.సూర్య, కుల్దీప్ మళ్ళీ గొడవ పడ్డారా..ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మిశ్రమ స్పందనలు వ్యక్తమయ్యాయి. జట్టు గెలిచినప్పటికీ ఇలాంటి ప్రవర్తన ఎందుకు జరిగిందని చాలా మంది నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. కానీ క్రికెట్ అభిమానులు ఈ వీడియో ఆధారంగా ఊహాగానాలు చేస్తుండగా, మరుసటి రోజే కుల్దీప్, సూర్య మళ్ళీ ఢీకొన్నప్పుడు టీమిండియాలోని మానసిక స్థితి స్పష్టమైంది. ఈసారి మాత్రం అది ప్రమాదవశాత్తు లేదా కోపంతో జరిగిన సంఘటన కాదు. ఇదొక సరదా చర్య. సూర్య తన సోషల్ మీడియా ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశాడు. మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనను తాను, కుల్దీప్ నటిస్తున్నట్లు చూపించాడు. ఈ వీడియో ద్వారా, సూర్య, కుల్దీప్ జట్టులో అంతా బాగానే ఉందని, మైదానంలో జరిగినదంతా వాగ్వాదాల ఫలితమేనని నిరూపించారు. అభిమానులు ఈ వీడియోను ఇష్టపడుతున్నారు. హార్దిక్, సూర్యలకు కోపం ఎందుకొచ్చింది? మ్యాచ్ తర్వాత జరిగిన సంఘటనను ఓసారి చూస్తే.. ఇదంతా పాకిస్తాన్ ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో జరిగింది. ఈ సమయానికి, పాకిస్తాన్ ఓటమి ఖాయమైంది. చివరి జోడీ క్రీజులో ఉన్నారు. హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో షాహీన్ అఫ్రిది హై షాట్ ఆడాడు. కానీ, కుల్దీప్ బౌండరీ వద్ద సులభమైన క్యాచ్ తీసుకోకుండా వదిలివేశాడు. బంతి బౌండరీ దాటింది. దీనిపై హార్దిక్ కోపంగా ఉన్నాడు. ఆ ఓవర్ చివరి బంతికి అతను పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. కానీ, కుల్దీప్ చేసిన తప్పుపై హార్దిక్ ఇంకా కోపంగా కనిపించాడు. కాబట్టి అతను మైదానంలోనే ఈ విషయాన్ని పరిష్కరించుకోవడానికి కుల్దీప్‌పై తన కోపాన్ని చూపించాడన్నమాట.

# ఐపీఎల్ 2026కు ముందే కేకేఆర్‌కు రెండో షాక్ గాయపడిన రూ.18 కోట్ల ప్లేయర్




ఐపీఎల్ 2026 (ఖూూ 2026) ప్రారంభానికి ఇంకా సుమారు నెలన్నర సమయం ఉంది. ప్రస్తుతం ఆటగాళ్లంతా టీ20 ప్రపంచకప్ 2026లో బిజీగా మారిపోయారు. ఈ క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు కొనుగోలు చేసిన ఓ ప్లేయర్ గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. దీంతో కేకేఆర్ టీం ఆందోళనలో పడింది. శ్రీలంక ప్లేయర్ మతీష పతిరానా ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో గాయపడి మైదానం విడిచిపెట్టాల్సి వచ్చింది. ఈ గాయంతో శ్రీలంక జట్టు మాత్రమే కాకుండా ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ కూడా తీవ్ర ఆందోళనకు గురవుతోందన్నమాట. ఈ ఊహించని సంఘటన ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ మూడో ఓవర్లో చోటుచేసుకుంది. ఓవర్లో నాలుగో బంతిని వేసిన వెంటనే పతిరానా ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్‌ను పట్టుకుని నొప్పితో నేలపై పడిపోయాడు. వెంటనే జట్టు ఫిజియో మైదానంలోకి వచ్చి చికిత్స అందించాడు. కొంతసేపటి తర్వాత రిస్క్ తీసుకోవద్దని నిర్ణయించుకుని పతిరానాను మైదానం బయటకు తీసుకెళ్లారు. ఐపీఎల్ 2026కి ముందే పతిరానాకు గాయంతో కేకేఆర్ కి టెన్షన్..పతిరానాకు దీర్ఘకాలిక గాయం అయితే, కేకేఆర్ తమ రెండు ప్రధాన విదేశీ బౌలర్లను కోల్పోయినట్లే అవుతుంది. ఇప్పటికే భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉన్న భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా ముస్తాఫిజూర్ రెహమాన్‌ను ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఇప్పుడు పతిరానా గాయం కేకేఆర్ కు మరింత ఇబ్బందికరంగా మారనుంది. గాయాలకు లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న పతిరానా, శ్రీలంకకు టీ20 వరల్డ్ కప్ సూపర్-8 అర్హత కీలకమైన సమయంలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో కీలక పాత్ర పోషించాల్సి ఉంది. కానీ తన స్పెల్‌లో నాలుగు బంతులు మాత్రమే వేసిన వెంటనే గాయపడి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇది శ్రీలంక జట్టుకు రెండో షాక్ తగిలింది. ఇప్పటికే స్టార్ ఆల్‌రౌండర్ వానిందు హసరంగా కూడా ఇదే హామ్‌స్ట్రింగ్ గాయంతో టోర్నమెంట్ నుంచి తప్పుకున్నాడు. పతిరానా దీర్ఘకాలం దూరమైతే కేకేఆర్ వద్ద విదేశీ పేసర్ ఎవరూ లేకపోవడం పెద్ద సమస్యగా మారుతుంది. కేకేఆర్ పై ఈ గాయం ప్రభావం ఎలా ఉంటుంది? కేకేఆర్ వద్ద భారత పేసర్లకు కొదవ లేదు. కానీ, విదేశీ బౌలర్ల విషయంలో ముస్తాఫిజూర్, పతిరానా మాత్రమే ప్రధాన ఎంపికలుగా ఉన్నారు. కాగితాల మీద చూస్తే ఈ ఇద్దరి చేరికతో కేకేఆర్ బౌలింగ్ బలంగా కనిపించింది. కానీ, వాస్తవ పరిస్థితి ఇప్పుడు భిన్నంగా మారింది. ముస్తాఫిజూర్‌ను ఇప్పటికే విడుదల చేయాల్సి రావడంతో, పతిరానానే కేకేఆర్ కు ఏకైక విదేశీ పేసర్‌గా మిగిలాడు. ఇప్పుడు అతడూ గాయపడటం వల్ల ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ప్రణాళికలు పూర్తిగా తారుమారయ్యే ప్రమాదం ఉంది. శ్రీలంకకు కూడా పతిరానా భారీ నష్టమే? శ్రీలంక జట్టుకు మంచి స్పిన్ బౌలర్లు ఉన్నప్పటికీ, వేగంగా వికెట్లు పడగొట్టే పేసర్ మాత్రం కొరతగా ఉంది. ఈ టీ20 వరల్డ్ కప్‌లో ఆ బాధ్యత పతిరానాపైనే ఉంది. అతడు మధ్య ఓవర్లలో, డెత్ ఓవర్లలో కీలక వికెట్లు తీయగలడు. ప్రపంచంలోని ఉత్తమ డెత్ బౌలర్లలో ఒకడిగా పతిరానాకు పేరు ఉంది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో పతిరానా లేకపోవడం వెంటనే కనిపించింది. తొలి 10 ఓవర్లలో శ్రీలంక ఒక్క వికెట్ కూడా తీయలేకపోయింది. పతిరానా లేకపోవడంతో మిగతా బౌలర్లు ఆస్ట్రేలియా బ్యాటర్లకు సులభ లక్ష్యాలుగా మారారు.

# టీ20 వరల్డ్ కప్ 2026లోనే ది బెస్ట్ భయ్యో



ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్ జోరుగా సాగుతోంది. ఎన్నో ఉత్కంఠ మ్యాచ్ లను ప్రేక్షకులు ఆస్వాదించారు. వీటితోపాటు కళ్లు చెదిరే క్యాచ్ లు, క్లాసికల్ ఇన్నింగ్స్, అద్భుతమైన ఫీల్డింగ్ ఇలా అన్ని విభాగాల్లో ఫ్యాన్స్ కు ఫుల్ పైసా వసూల్ అయ్యాయి. ఇలాంటి కోవకే శ్రీలంక, ఆస్ట్రేలియా మ్యాచ్ లోనూ చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం శ్రీలంక ఆటగాడు పథుమ్ నిస్సంక పట్టిన ఓ క్యాచ్ కూడా ఆకట్టుకుంది. ఈ క్యాచ్ కూడా 'టోర్నమెంట్ బెస్ట్ క్యాచ్'గా నిలిచేలా ఉంది. ఇన్నింగ్స్ ఆరంభంలో ఒక ఈజీ క్యాచ్‌ను వదిలేసిన నిస్సంక, అదే మ్యాచ్‌లో అద్భుతమైన క్యాచ్ పట్టుకుని ఆస్ట్రేలియా ఆటగాళ్లను షాక్ ఇచ్చాడు. టీ20 వరల్డ్ కప్ 2026లో 'క్యాచ్ ఆఫ్ ది టోర్నమెంట్'..? ఈ అద్భుత సంఘటన 17వ ఓవర్లో చోటు చేసుకుంది. శ్రీలంక బౌలర్ హేమంత్ ఆఫ్ స్టంప్ బయట ఫుల్ లెంగ్త్ బంతి వేయగా, గ్లెన్ మ్యాక్స్‌వెల్ రివర్స్ స్వీప్ ప్రయత్నం చేశాడు. బ్యాట్ స్వీట్ స్పాట్‌కు బంతి తగిలింది. అక్కడే బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న నిస్సంక ఎడమ వైపు గాల్లోకి పక్షిలా ఎగిరి, ఒంటి చేతితో కళ్లు చెదిరే క్యాచ్ తీసుకున్నాడు. ఒక్క క్షణం స్టేడియం మొత్తం ఆశ్చర్యపోయింది. ఇది టీ20 వరల్డ్ కప్ 2026లో బెస్ట్ క్యాచ్‌గా మారే ఛాన్స్ ఉందినిస్సంక సహజంగా కుడిచేతి ఫీల్డర్. కానీ, ఈ క్యాచ్ ని ఎడమ చేతితో పట్టుకోవడంతో మరింత ప్రత్యేకంగా నిలిచింది. పైగా బంతి వేగంగా రావడం, క్షణాల్లో నిర్ణయం తీసుకుని గాల్లోకి దూకడం.. దీంతో 'గ్రావిటీని సవాల్ చేసిన క్యాచ్'గా అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటికే బాబర్ ఆజం, షాహీన్ అఫ్రిది, షిమ్రోన్ హెట్‌మేయర్, బ్రియాన్ బెన్నెట్ లాంటి ఆటగాళ్లు అద్భుత క్యాచ్‌లు పట్టుకున్నారు. కానీ, నిస్సంక క్యాచ్ మాత్రం ప్రత్యేకంగా నిలిచింది. ప్రతిస్పందించడానికి అతనికి చాలా తక్కువ సమయం మాత్రమే లభించింది. అలాగే, తన బలహీనమైన చేతితో క్యాచ్ పట్టుకోవడం ఈ ప్రయత్నాన్ని మరింత గొప్పగా నిలిచేలా చేసింది. మ్యాక్స్‌వెల్ కొట్టిన బంతి వేగం, నిస్సంక గాల్లోకి ఎగిరిన తీరు.. ఇవన్నీ కలిపి దీన్ని టీ20 వరల్డ్ కప్ 2026లో బెస్ట్ క్యాచ్‌గా నిలిపాయి.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం






ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు. ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..? 2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది. పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..? నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటుంది. ఇది రెండు భాగాలుగా విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఙూూ)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది. త్వరలో కొత్త యాప్‌అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# పాన్ కార్డు ఉన్నవారికి సూపర్ ఛాన్స్.




దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలంటే పాన్ కార్డు అనేది తప్పనిసరి అనే విషయం అందరికీ తెలిసిందే. ఈ డాక్యుమెంట్ లేకపోతే ఎలాంటి ఆర్థిక సర్వీసులు పొందలేము. బ్యాంక్ అకౌంట్ పొందటం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ వరకు ప్రతీ పనికి ఇది అవసరమే. దీంతో పాన్ కార్డులోని వివరాలు సరిగ్గా ఉంచుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ తప్పుగా ఉంటే సులువుగా మార్చుకోవచ్చు. పాన్ కార్డు సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్‌లోనే వివరాలను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది ఆదాయపు పన్ను శాఖ. ఈ డిజిటల్ సేవల ద్వారా మీరు పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఫొటో, డిజిటల్ సిగ్నేచర్, తండ్రి పేరు లాంటి వివరాలు అన్నీ మార్చుకోవచ్చు. అలాగే ఈ-పాన్ పీడీఎఫ్ ఫైల్‌ను సెకన్లలోనే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఫొటో, డిజిటల్ సంతకాన్ని ఎలా మార్చుకోవాలో ఒకసారి చూద్దాం. ఫొటోను మార్చుకోవడం ఎలా అంటే..? -చీణూ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి -ఛేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా అనే ఆప్షన్‌పై క్లిక్ చేయండి -అప్లికేషన్ టైప్‌లో అనే కేటగిరిని ఎంచుకోండి -మీ పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఫారంను సబ్మిట్ చేయండి -ఈ-సైన్ ప్రాసెస్ ద్వారా స్కాన్డ్ కాపీస్ సబ్మిట్ చేయడం లేదా ఫిజికల్ డాక్యుమెంట్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి -ఐడెంటిటీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, స్కాన్డ్ సిగ్నేచర్ అప్‌లోడ్ చేయండి -యూపీఐ, క్రెడిట్, బెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేసి అక్‌నాలెడ్జ్‌మెంట్ కాపీని డౌన్లోడ్ చేసి పెట్టుకోండి.డిజిటల్ సిగ్నేచర్ అప్డేట్ చేసుకోవడమెలా..?-ఎన్ఎస్‌డీఎల్ పోర్టల్‌కు వెళ్లండి -చేంజెస్ లేదా కరెక్షన్ ఇన్ ఎగ్జిటింగ్ పాన్ డేటా ఆప్షన్‌పై క్లిక్ చేయండి -పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నెంబర్, పాన్ నెంబర్ ఎంటర్ చేయండి -ఈ-సైన్ ప్రాసెస్ ఆప్షన్‌ను ఎంచుకోండి ఆధార్‌తో పాటు మిగతా వివరాలు నమోదు చేయండి -సిగ్నేచర్ మిస్‌మ్యాచ్ బాక్స్‌పై క్లిక్ చేయండి -తల్లిదండ్రుల వివరాలు నమోదు చేయండి -ఐడెంటిటి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్, పాన్ కార్డ్ కాపీతో పాటు కొత్త సిగ్నేచర్ కాపీని అప్‌లోడ్ చేయండి -డిజిటల్ విధానంలో పేమెంట్ చేసి ప్రొసీడ్ అవ్వండి -అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌ను అప్ లోడ్ చేయండి

# బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్నారా.



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం..మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి. ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.




# ఎర్ర చీరలో దోర జామ పండులా

అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ ఎరుపు రంగు చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగవైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా చూసెయ్యండి.మలయాళి ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుంది.మలయాళి ముద్దుగుమ్మ కీర్తి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది తన అంద చందాలతోనే ప్రతి ఒక్కరినీ కట్టి పడేస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అవ్వాల్సిదే. ఏ పాత్రలోనైనా ఇట్టే ఒదిగిపోతూ, తన నటనతో మంచి గుర్తింపు సంపాదించుకుందినేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ టైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.నేను శైలజ మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టి మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ వచ్చాయి. ముఖ్యంగా మహానటి సినిమాలో నటించి ఓవర్ టైమ్ స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.ఇక ఈ మూవీ తర్వాత వరసగా అవకాశాలు అందుకొని, టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. అంతే కాకుండా తెలుగులో స్టార్ హీరోల సరసన నటించి, మెప్పించింది. ఇక ఈ మధ్య ఈ ముద్దుగుమ్మ తన చిన్ననాటి స్నేహితుడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. దీని తర్వాత ఈ అమ్మడు గ్లామర్ మరింత పెంచింది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.తెలుగులో అవకాశాలు తగ్గినా, బాలీవుడ్ వైపు వెళ్లి అక్కడ వరసగా సినిమాలు చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుణ్ ధావన్‌తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఉప్పు కప్పురంబు మూవీ తో అమెజాన్ ప్రైమ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగుతుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. తాజాగా రెడ్ కలర్ చీరలో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ ఫొటోస్ నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# మహేష్ బాబును రెండుసార్లు రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్



సూపర్ స్టార్ మహేష్ బాబు అనేక మంది స్టార్ హీరోయిన్లతో కలిసి నటించినప్పటికీ, ఒక స్టార్ హీరోయిన్ మాత్రం ఆయనతో నటించేందుకు నో చెప్పేసింది. దీంతో సిల్వర్ స్క్రీన్‌పై ఒక అరుదైన జోడి మిస్ అయ్యింది. మహేష్ బాబుకు రెండు సార్లు నో చెప్పిన ఆ నటి ఎవరో కాదు, దివంగత నటి సౌందర్య. మహానటి సావిత్రి లాంటి నటనతో ఒకప్పుడు ఫ్యాన్స్‌ను అలరించింది సౌందర్య. గ్లామర్ అంటే ఎక్స్‌పోజింగ్ కాదని.. అందంగా ఉంటే సరిపోతుందని చెప్పి.. తనకంటూ మంచి ఫ్యాన్ బేస్ పెంచుకుంది ఈమె.మహేష్ బాబు హీరోగా రూపొందిన యువరాజ్ సినిమా కోసం మొదట సౌందర్యను హీరోయిన్‌గా ఎంపిక చేశారట. ఆ సమయంలో నిర్వహించిన ఫోటో షూట్‌లో, మహేష్ బాబు సౌందర్య పక్కన చిన్నగా, తమ్ముడిలా కనిపించాడట. ఈ కారణంతో సౌందర్య ఆ సినిమాలో నటించడానికి నిరాకరించింది. ఆ తర్వాత సిమ్రాన్ ఆ పాత్రలో నటించింది. ఇలాంటి అనుభవమే మరోసారి ఎదురైంది. గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన అర్జున్ సినిమాకు కూడా ఇదే జరిగింది. ఈ చిత్రంలో మహేష్ బాబు జోడిగా శ్రియ నటించగా, ఆయనకు అక్క పాత్రలో కీర్తి రెడ్డి కనిపించారు. అయితే, ఈ అక్క పాత్ర కోసం ముందుగా సౌందర్యను సంప్రదించారట. మహేష్ బాబుకు అక్కగా చేయనని సౌందర్య ఆ పాత్రకు కూడా నో చెప్పినట్టు టాక్. ఈ విధంగా సౌందర్య రెండు సార్లు మహేష్ బాబుతో కలిసి నటించే అవకాశాలకు నో చెప్పేశారు. మొత్తంగా, ఈ అరుదైన కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పై సెట్ కాకుండానే పోయింది. ఇక అర్జున్ సినిమా విడుదలైన ఏడాదిలోనే సౌందర్య ఒక ప్రమాదంలో కన్నుమూశారు. ఇది మహేష్ బాబు అభిమానులకు ఒక తీరని కోరికగానే మిగిలిపోయింది.

# క్యూట్ క్యూట్ ఫొటోలతో మతిపోగొడుతున్న కృతి శెట్టి



ఉప్పెన సినిమాతో ఓవర్ నైట్ లో స్టార్ అయ్యింది అందాల భామ కృతిశెట్టి. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అలాగే తన నటనతో అందంతో ప్రేక్షకులను కవ్వించింది ఈ చిన్నది. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంది. ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.ఉప్పెన సినిమా తర్వాత కృతిశెట్టి శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో హిట్స్ అందుకుంది. దాంతో టాలీవుడ్ లో లక్కీ హీరోయిన్ గా మారిపోయింది ఈ చిన్నది. కానీ ఆ తర్వాత ఈ బ్యూటీ నటించిన సినిమాలన్నీ అట్టర్ ప్లాప్ అయ్యాయి.దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్దీంతో తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం తమిళంలో అవకాశాలు అందుకుంటుంది. ఈ ముద్దుగుమ్మ 2003 సెప్టెంబరు 21న కర్ణాటకలోని మంగళూరులో జన్మించింది, ముంబైలో పెరిగింది. ఆమె తండ్రి కృష్ణ శెట్టి వ్యాపారవేత్త, తల్లి నీతి శెట్టి ఫ్యాషన్ డిజైనర్.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.చిన్నతనం కృతి శెట్టి ఐడియా, షాపర్స్ స్టాప్, పార్లే, లైఫ్‌బాయ్ వంటి పలు బ్రాండ్‌ల వాణిజ్య ప్రకటనల్లో నటించింది. ఇక ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ ను చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. కృతి 2019లో హిందీ చిత్రం సూపర్ 30లో చిన్న పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది.సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫొటోలకు నెట్టింట మంచి క్రేజ్ ఉంది. ఆమె ఫొటోలకు నెటిజన్స్ ఫిదా

# ఆ అందం వెనుక ఆవేదన తెలిస్తే కన్నీళ్లు ఆగవు



ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ అంటే ఇలాగే ఉండాలి అనే కొన్ని రూల్స్ తనను మానసికంగా చాలా ఇబ్బంది పెట్టాయని ఆమె చెబుతోంది. అందరూ తనను పొగుడుతున్నా.. తనలో మాత్రం 'నేను వీళ్లందరి కంటే తక్కువ' అనే భావన ఉండేదట. ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. మనందరి ఫేవరెట్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ స్ట్రగుల్స్ గురించి పలు విషయాలు పంచుకుంది మృణాల్. సినిమా రంగంలో హీరోయిన్ అంటే ఒక నిర్దిష్టమైన ఆకృతిలో ఉండాలి, ఇలాగే కనిపించాలి అనే అలిఖిత నిబంధనలు ఉంటాయని మృణాల్ అభిప్రాయపడింది. "నేను హీరోయిన్ మెటీరియల్ కానేమో, లీడింగ్ లేడీగా ఉండటానికి నాకు తగిన అర్హతలు లేవేమో అని ఒకప్పుడు చాలా బాధపడ్డాను. మన చుట్టూ ఉన్న ప్రపంచం అందానికి ఒకే రకమైన డెఫినిషన్ ఇస్తుంది. ఆ చట్రంలో మనం ఇమడలేకపోతే మన మీద మనకే వ్యక్తం చేసింది. తనను తాను ఇతరులతో పోల్చుకోవడం వల్ల తనలోని ఆత్మవిశ్వాసం పూర్తిగా దెబ్బతిన్న రోజులను ఆమె గుర్తు చేసుకుంది.తెర వెనుక అసలు కథ.చాలామంది నటులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నా.. బయటకు మాత్రం ఎంతో కాన్ఫిడెంట్‌గా నటిస్తారని మృణాల్ చెప్పింది. "స్క్రీన్ మీద లేదా పబ్లిక్ ఈవెంట్లలో మేము ఎంతో ధైర్యంగా కనిపిస్తాం. కానీ ప్రైవేట్ లైఫ్ లో మాత్రం ఎన్నో ఇన్ సెక్యూరిటీస్ తో పోరాడుతుంటాం. చాలామంది నటులు తమ లోపల ఉన్న భయాలను బయటపెట్టరు'' అని ఆమె పేర్కొంది.ఒక వ్యక్తి ఎంత సక్సెస్ లో ఉన్నా సరే, తన రూపం గురించి ఇతరులు ఏమనుకుంటారో అనే భయం వారిని వెంటాడుతూనే ఉంటుందని మృణాల్ స్పష్టం చేసింది. ఈ కాలంలో సోషల్ మీడియా వల్ల అందం మీద ఒత్తిడి మరింత పెరిగిందని మృణాల్ అభిప్రాయపడింది. ప్రతి ఒక్కరూ ఒకరి రూపాన్ని విశ్లేషించడం, కామెంట్లు చేయడం వల్ల 'పర్ఫెక్ట్' గా కనిపించాలనే తపన భారంగా మారుతోందని ఆమె చెప్పింది.ఆన్‌లైన్‌లో వచ్చే పోలికలు, విమర్శలు మనిషిలో ఉన్న సెల్ఫ్ డౌట్‌ను ఇంకా పెంచుతాయని మృణాల్? హెచ్చరించింది. ముఖ్యంగా యువత సోషల్ మీడియాలో చూసే అవాస్తవ అందాల వాటిని అందుకోవాలని ఒత్తిడికి గురికావద్దని మృణాల్ సూచించింది. మృణాల్ ఠాకూర్ మాటలు వింటుంటే.. సక్సెస్ లో ఉన్న వ్యక్తులు కూడా తమ జీవితంలో ఎన్నో మానసిక సంఘర్షణలను ఎదుర్కొంటారని అర్థమవుతుంది. అందం అనేది బాహ్య రూపంలో లేదు, అది మన మనసులో ఉండే ఆత్మవిశ్వాసంలో ఉందని మృణాల్ నిరూపించింది. తన బలహీనతలను ధైర్యంగా ఒప్పుకోవడం వల్లే మృణాల్? ఈరోజు ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడింది.

# చేతికి కట్టు.ఏం జరిగిందో చెప్పిన మెగాస్టార్ చిరంజీవి



అల్లు అరవింద్ తనయుడు అల్లు శిరీష్ వివాహం సందర్భంగా మొదటి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందించారు. అల్లు అరవింద్ దంపతులు, అల్లు శిరీష్ స్వయంగా చిరు ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలతో పాటు వివాహ ఆహ్వాన పత్రికను అందించి పెళ్లికి ఆహ్వానించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరలయ్యాయి. చాలా రోజుల తర్వాత అల్లు, మెగా ఫ్యామిలీలు ఒకేసారి కనిపించంతో అభిమానులు హ్యాపీగా ఫీలయ్యారు. ఇదే సమయంలో చిరంజీవి చేతికి కట్టు ఉండటం గమనించి అభిమానులు ఆందోళన చెందారు. ఆయనకు ఏమైందంటూ ఆరా తీయడం మొదలు పెట్టారు. అంతకు ముందు ఐ అండ్ బ్లడ్ బ్యాంక్ ను సందర్శించినప్పుడు కూడా చేతికి కట్టుతో కనిపించారు మెగాస్టార్. నొప్పిని భరిస్తూనే ఎంతో ఓపికగా తన అభిమానులతో కలిసి సరదాగా ఫొటోలు, వీడియోలు దిగారు. దీంతో మెగాభిమానులు టెన్షన్ పడ్డారు. ఈ క్రమంలో చిరంజీవి స్వయంగా తన ఆరోగ్య పరిస్థితిని వివరిస్తూ పోస్ట్ పెట్టారు."చేతికి పట్టీ ఉండటం గమనించి పలువురు శ్రేయోభిలాషులు నా ఆరోగ్యం గురించి ఆరా తీశారు. నా భుజానికి చిన్న కీ–హోల్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం నేను బాగానే కోలుకుంటున్నా. ఇప్పటికే నా రొటీన్ లైఫ్ కు తిరిగి వస్తున్నాను. ఈ విషయంలో ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ నితిన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. సర్జరీ విషయంలో తీసుకున్న జాగ్రత్తలు, ఆయన నైపుణ్యంతో ఆ ప్రక్రియ అంతా సజావుగా, సౌకర్యవంతంగా సాగింది. నా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమ, అభిమానం, అందిస్తున్న దీవెనలకు మనసు ఎంతో సంతోషంగా ఉంది' అని చిరంజీవి రాసుకొచ్చారు.

# ఫంకీ' సినిమాకు మిక్స్‌డ్ టాక్



లైలా తర్వాత ఏడాది పాటు గ్యాప్ తీసుకున్నాడు విశ్వక్ సేన్. ఫంకీ సినిమా కోసం అన్నీ తానై వ్యవహరించాడు. ప్రమోషన్లలోనూ చురుగ్గా పాల్గొన్నాడు. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీ టీజర్, ట్రైలర్ ఆడియెన్స్ ను బాగానే ఆకట్టుకున్నాయి. దీంతో ఫంకీ మూవీకి రిలీజ్ కు ముందే పాజిటివ్ బజ్ క్రియేట్ అయ్యింది. అయితే ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న రిలీజైన ఫంకీ సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చింది. అనుదీప్ వన్ లైనర్స్ పంచులు బాగానే పేలినా జాతి రత్నాలు రేంజ్ లో మరీ సినిమా లేదని నెగెటివ్ కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాకు వస్తోన్నటాక్, రివ్యూల గురించి నాగ వంశి స్పందిస్తూ 'నేనేమీ సాగర సంగమం సినిమా చేశానని చెప్పలేదు మేము చేసింది కామెడీ సినిమా' అని చెప్పడం గమనార్హం. ఇదిలా ఉంటే ఫంకీ సినిమా రిజల్ట్ నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఒక ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. అదేంటంటే..నిజానికి ఈ సినిమాకి విశ్వక్ సేన్ మొదటి ఎంపిక కాదట .ముందుగా డైరెక్టర్ అనుదీప్ ఈ సినిమా కథతో పాన్ ఇండియ హీరో తేజ సజ్జను కలిసారట. అయితే అప్పటికే మిరాయ్ సినిమాతో బిజీగా ఉండడం, ఇతరత్రా కారణాలతో తేజ ఈ కథను చేయలేనని చెప్పాడట. దీంతో ఈ కథ విశ్వక్ సేన్ వద్దకు వెళ్లిందని సమాచారం. అనుదీప్ కథ విన్న విశ్వక్ వెంటనే ఒకే చెప్పడంతో ఫంకీ సినిమా పట్టాలెక్కిందట. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. హనుమాన్, మిరాయ్ లతో పాన్ ఇండియా హీరోగా మారిపోయిన తేజ సజ్జ ఈ సినిమాని రిజెక్ట్ చేసి సేఫ్ అయ్యాడని కామెంట్స్ చేస్తున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794